విశాలాంధ్ర



ఏలూరు
పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 09 మే 2024 8 పేజీలు

జంతువులను రక్షించడం మన బాధ్యత

కలెక్టరు సుమిత్ కుమార్

విశాలాంధ్ర-భీమవరం: జంతువులను రక్షించడం, ప్రేమగా చూసుకోవడం, మనం బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం జెపి రోడ్డులోని అష్టలక్ష్మీ ఆలయంలో అంతర్జాతీయ జంతు ప్రేమికులు, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్స్ 110 ఆధ్వర్యంలో వీధి జంతువులకు 30 నీటి బిందెలను జిల్లా కలెక్టరు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మూగ జంతువుల కోసం ఈ వేసవిలో ప్రధాన కూడళ్లలో నీటి కుండలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మానవులుగా మనమే వేడిని భరించలేకపోతున్నామని, జంతువులను రక్షించడం మన బాధ్యత అని, జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు ఆలోచనతో ముందుకు రావాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో దాత దేగల భవాని శీతల్, ఇంటర్నేషనల్ అలయన్స్ మాజీ ప్రెసిడెంటు వి.వి.యస్.శర్మ, వై.గోపీనాథ్, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు పాశం సుభద్ర దేవి, అల్లు వనజాక్షి, ఝాన్సీ, ఎం. అమ్ములు, మైధిలి, జి. రమ్య, ఎస్.నాగలక్ష్మి, సుంకర దాసు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అనుపమ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - కలిదిండి: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావును గెలిపించాలని పెద్ద కోడలు శ్రీఅనుపమ ఇంటింటా ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం మండలంలోని కొండూరు గ్రామంలో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీఅనుపమ మాట్లాడుతూ ప్రస్తుతం అమలయ్యే సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. మంచి చేసే జగనన్న ప్రభుత్వానికి అండగా ఉందామన్నారు. కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి గా దూలం. నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌లకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకుందాం అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుసుంపూడి కనకదుర్గారాణి, నంబూరి శ్రీదేవి, పోతుమర్రు కిట్టు, పాము రవికుమార్, వడుపు రామారావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ప్రార్థనలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఎన్నికలు సజావుగా సక్రమంగా జరగాలంటూ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని కొర్రగుంటపాలెం గ్రామంలో ఇమ్మానుయేలు చర్చిలో పాస్టర్ల సమావేశం పాస్టర్ ఉప్పల విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఈనెల 13న జరగనున్న సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా సాగాలని, అధికారులుకొరకు, నాయకులకొరకు, మంచి వాతావరణం ఉండాలని పాస్టర్లు ప్రార్థనలు చేశారు. ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పుట్ట పీటర్, జాషువాజ్యోతి, స్వర్ణరాజు, ప్రసన్నరాజు, సుధాకర్, విశ్వాసులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.2 లక్షలు స్వాధీనం

విశాలాంధ్ర -కామవరపుకోట : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కామవరపుకోట ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా బుధవారం ఒక వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లేని రూ. 2లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు చెక్ పోస్ట్ ఎన్నికల అధికారి మహమ్మద్ మోహిద్దీన్ తెలిపారు. ఈ నగదు వీరిశెట్టి గూడెంకు చెందిన కారులో వెళుతున్న వ్యక్తి వద్ద స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఎస్ఐ స్వామి ద్వారా ఏలూరు ట్రెజరీలో జమ చేయనున్నట్టు తెలిపారు. నగదుకు సంబంధించిన తగు పత్రాలను చూపించినట్లయితే నగదు సంబంధించిన వ్యక్తికి ఇస్తామన్నారు. వాహనాల తనిఖీలలో పోలీసు సిబ్బంది కే. రమేష్, కే. రామకృష్ణ, సూర్యారావు, షేక్ నాగూర్, ఎం. నాగార్జున, వీడియో గ్రాఫర్లు వీరమల్ల మధు, సౌజన్ సాయి పాల్గొన్నారు.

మేజర్ పంచాయతీ ధర్మాజీగూడెంలో ఎన్నికల హడావుడి

విశాలాంధ్ర-లింగపాలెం: రాజకీయ చైతన్యం కలిగిన మేజర్ పంచాయతీ ధర్మాజీగూడెంలో ఒక్కసారిగా ఎన్నికల హడవుడి మొదలైంది. రాజకీయాలను ప్రభావితం చేసే ఈ పంచాయతీలో ఎన్నికల సందర్భంగా ఓటర్లు నిశబ్ధంగా ఉన్నారని, నాయకులు సైతం మౌనంగా ఉన్నారంటూ విశాలాంధ్రలో ప్రశ్నించిన కథనంపై ఒక్కసారిగా ఆయా పార్టీల నాయకులలో కదలిక వచ్చింది. దీంతో ప్రధాన పార్టీల నాయకులు ఆ పార్టీల తరపున పోటీలో ఉన్న అభ్యర్థుల విజయం కోసం ప్రచారం మొదలుపెట్టారు. దీంతో పంచాయతీలో ఒకటే ఎన్నికల సందడి నెలకొంది. దాదాపు6890 మంది ఓటర్లున్న ఈపంచాయతీలో వీరిని తమ వైపు తిప్పుకునేందుకు స్థానికంగా ఉన్న పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ వ్యూహాలకు పదును పెట్టారు. పోలింగ్ కొద్ది రోజులు మాత్రమే ఉండటంతో వీరంతా తమ ప్రచారాన్ని వేగవంతం చేశారు. లింగపాలెం మండలంలో ఒక పార్టీకి చెందినవారు ఓటర్లకు డబ్బు పంపిణీ మొదలు పెట్టారు. మండలంలోని కొన్ని గ్రామాలలో ఓటుకి వెయ్యి చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది.

ఎన్డీఏ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - కలిదిండి : ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి, ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలంలోని తాడినాడ,చిన్న తాడినాడ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

తాడినడ, చిన్న తాడినాడ గ్రామాల ప్రజలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రాజధాని లేదు, పోలవరం లేదు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది లేదు, రైతుకు నీరు లేదు, కార్మికులకు ఉపాధి లేదు, ఉద్యోగస్తులకు జీతాలు లేవు, అక్కచెల్లెమ్మలకు రక్షణ లేదు, ఆఖరికి మన పొలాల పైన మనకు హక్కు కూడా లేకుండా చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో మీ అందరికి మంచి రోజులు వస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సమీక్ష

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలింగ్ ప్రక్రియకు అవసరమైన అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్‌లో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల సన్నద్ధత, ప్రవర్తనా నియమావళి అమలు తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి లతో సాధారణ వ్యయ పరిశీలకులు డాక్టర్ కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ. రామన్, పోలీస్ అబ్జర్వర్ టి. శ్రీధర్ సమావేశ మయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 1,744 పోలింగ్ కేంద్రాల్లో ఈనెల 13వ తేదీన నిర్వహించే పోలింగ్ ప్రక్రియ ఏర్పాట్లను వివరించారు.

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఈవిఎం కమిషనింగ్ సంబంధించిన తాజా స్థితిని వివరించారు. ఓటరు స్లిప్పులు(ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు) పంపిణీకూడా దాదాపు పూర్తయిందన్నారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రి, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్, సెంటర్ల లో ఏర్పాట్లు వివరించారు. ఈసందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబం ధించి పోలీస్ బందోబస్తూ, శాంతభద్రతల వివరాలను జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి వివరించారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులను గెలిపించి ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు ను చేసుకోవాలని కూటమి ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ కుమార్ యాదవ్ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు అన్నారు బుధవారం మండలంలోని దర్భ గూడెం జీలిగిమిల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పోలవరానికి గ్లాసు గుర్తు ఏలూరు పార్లమెంట్ కి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని సూచించారు ఎన్నికల

ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ముప్పిడి సురేష్ రెడ్డి సాంబ గూడపాటి అరుణ్ కుమార్ చిరంజీవి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కామవరపుకోట : సార్వత్రిక ఎన్నికల విధుల్లో కేటాయించబడిన అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జంగారెడ్డిగూడెం సీఐ పి. రాజేష్ పేర్కొన్నారు.

బుధవారం కామవరపుకోట ఎన్నికల చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికలలు సమీపిస్తున్న వేళ విధుల్లో ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఆధారాలు లేని 50 వేల రూపాయలకు పైబడి ఉన్న నగదును స్వాధీనపరుచుకోనున్నట్లు సిఐ రాజేష్ తెలిపారు. ఇప్పటికే కామవరపుకోట చెక్పోస్ట్ లో వాహనాల తనిఖీల్లో 25 కేసులు నమోదు కావడం సిబ్బంది పనితీరుకు దర్పణం అన్నారు. తనిఖీ రిజిస్టర్ లను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో చెక్పోస్ట్ ఎన్నికల అధికారి మహమ్మద్ మోహిద్దీన్, హెడ్ కానిస్టేబుల్ కే రమేష్, కానిస్టేబుల్స్ కే రామకృష్ణ, సూర్యారావు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు గ్రామానికి చెందిన ఆంజనేయ పెట్రోల్ బంక్ యజమాని పరిరెడ్డి వాసు మజ్జిగ పంపిణీ చేశారు. సేవా దృక్పథంతో ఈయన చేపట్టిన మజ్జిగ పంపిణీపై స్థానికులు అభినందించారు.

ధర్మరాజు ర్యాలీ

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండల పరిధిలో ఉన్న పలు గ్రామాల్లో ఉంగుటూరు నియోజకవర్గ కూటమి అసెంబ్లీ అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు జనసేన - టీడీపీ - బీజేపీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లారు. బుధవారం ఉద యం మండల పర్రు గ్రామంలో భారీ ర్యాలీగా ప్రారంభమై అడవికొలను, ఏనికపల్లి, భువనపల్లి, క్రొవ్విడి, బావయిపాలెం, సిద్దాపురం గ్రామాల మీదుగా వెళ్లి ఛానమిల్లి గ్రామం చేరుకున్నారు. ఈ సందర్భంగా ధర్మరాజు మార్గ మధ్యలో ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.ప్రతి గ్రామంలో పుర వీధుల్లోకి వెళ్లి “ గాజు గ్లాస్” “సైకిల్” గుర్తులను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన - టీడీపీ - బీజేపీ శ్రేణులు, మండలాల అధ్యక్షులు, మండల నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలోనే మహిళలకు అండ

విశాలాంధ్ర- తణుకు : మహిళా శక్తి పథకాలను అన్నివోట్ల స్త్రీలు స్వాగతిస్తున్నారని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి కృష్ణ తులసి అన్నారు. బుధవారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి తరపున ఆమె ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి కూటమికి ఓటు వేయాలని అభ్యర్థించారు. వేల్పూరు గ్రామంలో కృష్ణ తులసి పర్యటనకు భారీ స్పందన లభిస్తోంది . ప్రతి చోట మహిళలు, యువకులు రైతులు ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆమె అన్నారు. వచ్చే ఎన్నికల్లో నరసాపురం పార్లమెంటు నియోజకవర్గంలో కమలం గుర్తు మీద ఓటు వేసి భూపతి రాజు శ్రీనివాస్ వర్మను, తణుకు అసెంబ్లీ నియోజక వర్గంలో సైకిల్ గుర్తు మీద ఓటు వేసి ఆరిమిల్లి రాధాకృష్ణను గెలిపించాలని కృష్ణ తులసి కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

11న న్యాయస్థాన సముదాయానికి శంకుస్థాపన

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం న్యాయస్థాన సముదాయంలో నూతన భవనాల నిర్మాణానికి ఈ నెల 11న హైకోర్టు న్యాయమూర్తులు శంకుస్థాపన చేయనున్నారని భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వి.రమణరావు, కార్యదర్శి పాక రమేష్ తెలిపారు.

బుధవారం భీమవరంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ ఆకుల శేషసాయి, జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ బి.ఎస్.భానుమతి, జస్టిస్ సుబ్బారెడ్డి సత్తిలచే శంకుస్థాపన కార్యక్రమం జరుగుతున్నారు. అనంతరం ఆనంద పంక్షన్ హాల్లో జస్టిస్ ఆకుల శేషసాయి దంపతులకు సత్కార సభ జరుగుతుందని, న్యాయవాదులందరూ పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు కొండూరి సూర్యనారాయణ బాబు, ఎ.వి.రాజు, ఉండపల్లి రమేష్ నాయుడు, యేలేటి న్యూటన్, సుంకర చంద్ తదితరులు పాల్గొన్నారు.

10న ఇండియా కూటమి భారీ బహిరంగ సభ

విశాలాంధ్ర -భీమవరం: కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 10వ తేదీన భీమవరంలో జరిగే భారీ బహిరంగ సభను యావత్ ప్రజానీకం జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10న సాయంత్రం 4 గంటలకు కొత్త బస్టాండ్ నుండి పెద్దర్యాలీ అనంతరం ప్రకాశం చౌక్ సెంటర్‌లో 5 గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రధాన వక్తగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు విచ్చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి కెబిఆర్ నాయుడు, మాజీ ఎంపి కనుమూరి బాపిరాజు, సిపిఐ, సిపిఎం నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొని మీ యొక్క మద్ధతుని తెలపాలని మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు. నర్సాపురం పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న కె.బి.ఆర్.నాయుడు, ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జె.ఎన్.వి. గోపాలన్, బి.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర -మొగల్తూరు :మండలంలోని పేరుపాలెం సౌత్ మొళ్ళపర్రు గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి నరసాపురం అసెంబ్లీ

అభ్యర్థి బొమ్మిడి నాయకర్, ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ విజయానికి మద్దతుగా నరసాపురం మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేళం బన్ను,మాజీ వైస్ ఎంపీపీ అంద్రాజు రామన్న, తదితర టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బండి వెంకటేశ్వరరావు గెలుపు.. ఏలూరు అభివృద్ధికి మలుపు

ఏలూరు కార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ కార్యదర్శి బొండాడ హరినారాయణమూర్తి

విశాలాంధ్ర-ఏలూరు: బండి గెలుపు ఏలూరు అభివృద్ధికి మలుపు అని ఏలూరు కార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ కార్యదర్శి బొండాడ హరి నారాయణమూర్తి పేర్కొన్నారు. సిపిఎం, కాంగ్రెస్,ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన ఇండియా కూటమి సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని రామకృష్ణ పురం, మినీ బైపాస్ రోడ్డులో నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి స్వాగతం పలికిన కార్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి హరినారాయణమూర్తి బండి వెంకటేశ్వరరావుకి పూలమాల వేసి,కంకి కొడవలి గుర్తుకే మన ఓట్లు, బండి వెంకటేశ్వరరావును గెలిపించాలంటూ నినాదాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏలూరు నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు కు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. ప్రజల

సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా ఉద్యమాలు నిర్వహించే కమ్యూనిస్టు పార్టీల నాయకులను గెలిపించుకోవడం ద్వారా మన సమస్యల పరిష్కారానికి మన వంతు ప్రయత్నం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు మహబూబ్ షరీఫ్, కమిటీ సభ్యులు గ్రంధి నాగ రవి కిషోర్, ఉప్పులూరి కేశవరావు, మేకల వెంకట శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజక అభివృద్ధికి కృషి చేస్తా: నోబుల్

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే బొడ్డు నోబుల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ ఒక సారి అవకాశం ఇస్తే నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కైకలూరు నియోజకవర్గం లోని కైకలూరు మండలం లోని పల్లేవాడ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో విజయీభవ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తాననీ, గ్రామానికి కావలసిన మౌలిక సదుపా యాలు కల్పిస్తానని, ముఖ్యంగా మీకు కావలసిన త్రాగునీరు,

సిసిరోడ్డు, మౌలిక వసతులు కల్పించడంలో వంటి వాటిపై దృష్టి పెట్టి ప్రతి గ్రామాన్ని నా సొంత గ్రామాల్లా భావించి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామం మీ వెంటే ఉంటుందని, మేమంతా మీ నాయకత్వం కావాలి అని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి

విశాలాంధ్ర -భీమవరం: చిన్న రాష్ట్రాలతో హాంకాంగ్, మలేషియా, దుబాయ్ తరహా అభివృద్ధి సాధ్యమని, రాయలసీమ లేని ఆంధ్రప్రదేశ్ కోసం నిర్మాణాత్మక పాత్రను పోషిస్తామని సస్య శ్యామలం సేవా సంస్థ వ్యవస్థాపకుడు కలిదిండి భగవాన్ రాజు అన్నారు. బుధవారం భీమవరంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో రాయలసీమతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావాలని అక్కడ నుంచి వాదనలు వచ్చాయని కానీ సీమాంధ్రతో కొత్త రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర విడి విడిగా ఉండటమే మేలన్నారు. ప్రత్యేకంగా రాయలసీమ రాష్ట్రం కావాలని ఇప్పుడు అక్కడ ఉద్యమాలు మొదలవుతున్నాయని, ఈ తరుణంలో విడిపోవడమే మేలని ఆయన అభిప్రాయపడ్డారు. కోస్తాంధ్రలో అపారమైన వనరులున్నాయని, యువత ఉందని, మేధావులున్నారని, కష్టపడే ప్రజలున్నారని కానీ మనం వెనుకబడే ఉన్నామని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మోడీ తరువాత ప్రధాని ఎవరంటే ఉత్తర భారతంలోని నాయకుల పేర్లు ప్రస్తావిస్తున్నారని, మన దక్షిణాది రాష్ట్రాలకు ఆ సత్తా లేదా ప్రధానికి మనం ఎందుకు పోటీకాకూడదని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో ముదుండి రవి వర్మ, కలిదిండి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర - గణపవరం: మన్యం వీరుడు, పశ్చిమగోదావరి జిల్లా వాసి అల్లూరి సీతారామ రాజుకు భారతరత్న ఇవ్వాలని 2024 ఎన్నికల్లో ప్రజాప్రతినిగా ఎన్నికైన తెలుగు వారు అల్లూరి తెలుగువారి కీర్తి గుర్తుగా పార్లమెంట్లో అల్లూరి విగ్రహం ఏర్పాటు చేసి 100 రూపాయల స్మారక నాణేన్ని విడుదల చేయాలని ప్రముఖ సామాజిక వేత్త, జాతీయవాది గణపవరం గ్రామానికి చెందిన రుద్రరాజు వేంకట సూర్యనారాయణ రాజు (ఆర్ వి ఎస్) అన్నారు. అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. గణపవరం దండు మారమ్మ దేవస్థానం వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన Axis Bank Limited, Vijayawada వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పెన్మెత్స వెంకట విజయలక్ష్మి గారికి డి.23-12-2024న రిజిష్టరు వీలునామా దస్తావేజు నెం.244/2014 యస్.ఆర్.ఓ. భీమవరం ద్వారా ఆమె తండ్రి గారైన వేగేశ్న వెంకట్రామరాజు గారి వలన పొందియున్నారు. సదరు పెన్మెత్స వెంకట విజయలక్ష్మి గారు అట్టి ఆస్తికి చెందిన లింకు దస్తావేజులలో ఒక ఒరిజినల్ లింకు విక్రయ ద.నెం.753/1973 యస్.ఆర్.ఓ.ఉండి గల డాక్యుమెంటు పోయినదని, దొరకలేదని తెలిపియున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్తావేజుపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరుచేసిన ఋణంపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు వున్నచో 7రోజుల లోపు వ్రాతపూర్వకంగా ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచిఆస్తిగా భావించి లోను మంజూరు చేయబడునని మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయజాలవు.

షెడ్యూలు: పశ్చిమ గోదావరి డి॥, ఆకివీడు సబ్.డి॥,కాళ్ళ(మం), కల్లకూరు గ్రామ పంచాయితీ ఏరియా, కల్లకూరు గ్రామ సర్వే నెం.280/8, 17లో డోర్.నెం.2-54/1, అసిస్మెంట్ నెం.166 కలిగిన చ.గ.1551.6లు స్థలమునకు **హద్దులు. తూర్పు:** పి. వెంకట సత్యనారాయణరాజు స్థలం, **దక్షిణం:** రాజవీధి, **పడమర:** కె. వెంకట రామానుజా చార్యులు గారిగోడ, **ఉత్తరం:** పోలేరమ్మ గుడి వీధి.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

FORMAT C-1

Declaration about Criminal Cases

[As per the judgment dated 25th September. 2018. of Hon'ble Supreme Court in WP (Civil)No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.]

Name and Address of Candidate: UMABALA GUDURI
401, PCR Pride, PP Road, Bhimavaram

Name of political party: YUVAJANA SHRAMIKA RYTHU CONGRESS PARTY

Name of Election: General Parliament Elections May 2024

Name of Constituency: 09-Narasapuram Constituency

I, Umabala Guduri, a candidate for the above mentioned elections, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl.No	Name of Court	Case No & Date	Status of case(s)	Section(s)of Acts concerned and brief description of offences
1.	I Addl. Chief Metropolitan Magistrate Court Judge, Visakhapatnam	1) CC 1227/2021 2) DVC/86/2022	Summons Call withMPs	1) 498-A, 354(a), 506 IPC in CC 1227/2021 2) Under the provisions of Domestic Violence Act in DVC 86/2021

(B) Details about cases of conviction for criminal offences

Sl.No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
NOT APPLICABLE			

Published by contesting candidate of 09 Narasapuram on behalf of Yuvajana Shramika Rythu Congress Party, UMABALA GUDURI

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ఓటర్లను అభ్యర్థిం చారు. మండలంలోని బోడిగూడెం

గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో జమ్మి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమితో పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలుపొందాలని అన్నారు. ప్రత్యేక హోదా కావాలన్నా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలి పారు. తమ అమూల్యమైన ఓటును పోలవరం నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి దువ్వెల సృజనకు హస్తం గుర్తుపై, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిని కావూరి లావణ్యకు హస్తం గుర్తుపై వేసి గెలిపించాలని శ్రీనివాసరావు బోడిగూడెం గ్రామ ప్రజలను గడపగడపకు తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగవరపు అద్దయ్య, వి. సత్యనారాయణ, గుడే. శ్రీను, ఎ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర -చింతలపూడి: ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపుకై సిపిఐ ఇంటింటి ప్రచారం చేసింది. బుధవారం పాత చింతలపూడి గ్రామంలో సిపిఐ కార్యకర్తలు ఇండియా కూటమి

అభ్యర్థులైన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించవలసిందిగా మతోన్మాద బిజెపిని ఓడించాలని పిలుపునిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, శాఖ కార్యదర్శి ముల్లగిరి నాగేశ్వరావు, మండల కమిటీ సభ్యులు బోడ వజ్రం, మల్ల గిరి లాజరు, సరిపెల్లి లెనిన్, తొర్లపాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్ సమర్థవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-ఉండి: మాక్ పోలింగ్, పోలింగును పివోలు, ఏపివోలు సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నిక అధికారి సుమిత్ కుమార్ తెలిపారు.బుధవారం ఉండి జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రిసైడింగు, సహాయ ప్రిసైడింగ్, సెక్టోరల్ అధికారులకు మాక్ పోల్, పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులను ఉండి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సి.వి. ప్రవీణ్ ఆదిత్య కలసి జిల్లా కలెక్టరు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పివోలు, ఎపివోలు సమన్వయంతో పనిచేసి పోలింగును విజయవంతం చెయ్యాలన్నారు. ఎన్నికల ప్రక్రియ, ఈవియంలపై శిక్షణలో వివరించారు. మాక్ పోల్ నిర్వహణ చేపట్టే సమయంలో నియమ నిబంధనలు తదితర అంశాలను విపులంగా జిల్లా కలెక్టరు వివరించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అవసరమైన అన్ని విషయాలను క్షుణంగా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలు, నిబంధనల పుస్తకాలను బాగా చదువుకోవాలని ఏమైనా సందేహాలు ఉంటే వెనువెంటనే నివృత్తి చేసుకోవాలని అన్నారు. పోలింగ్ రోజున పోలింగు కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎన్నికల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు తీసుకురావాలని అన్నారు, శిక్షణ కార్యక్రమంలో ప్రతి విషయాన్ని ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకుని ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు అత్యంత బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ అన్నారు.శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్, సెక్టార్ అధికారులు, తహశీల్దారులు, డిప్యూటీ తహసీల్దార్లు, ఉండి, కాళ్ళ, ఆకివీడు, పాలకోడేరు మండలాల పివోలు, ఏపివో లు, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గంధం సురేష్ స్మారక పురస్కారాల ప్రదానం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : మీడియా సిబ్బంది బాధ్యతతో పనిచేసి సామాజిక గౌరవం పొందాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి.సోమ సుందర్ కోరారు.గంధం సురేష్ స్మారక ఎలక్ట్రానిక్ మీడియా జిల్లాస్థాయి ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రెస్ క్లబ్ బుధవారం నిర్వహించిన పురస్కార ప్రదాన కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిసెట్టి రంగసురేష్ అధ్యక్షత వహించారు. రంగసురేష్ మాట్లా డుతూ సుమారు దశాబ్దకాలం పాటు ఎలక్ట్రా నిక్ మీడియాలో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న గంధం సురేష్ చిన్నవయసులోనే కన్నుమూయడం బాధాకరమని అన్నారు. మంచి పరిశోధనాత్మక కథనాలు అందించడం ద్వారా పలు సమస్యలను వెలుగులోకి తెచ్చిన సురేష్ తోటి పాత్రికేయుల సంక్షేమానికి కూడా కృషి చేసారని గుర్తు చేశారు. గంధం సురేష్ స్మారకార్థం ఆయన జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల తోడ్పాటుతో తాడేపల్లిగూడెం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు పురస్కారా లను గత సంవత్సరం ప్రవేశపెట్టామని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లా డుతూ ప్రపంచంలో అత్యంత ప్రమాదకర వృత్తులలో మీడియా కూడా ఉందని , పాత్రికేయులు అందరూ ఇష్టపడే ఈ వృత్తిలోకి వచ్చారని , అందువల్ల కష్టాలను భరిస్తూనే ,సామాజిక బాధ్యతతో విధి నిర్వహణ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తమ జర్నలిస్ట్ లకు పురస్కారాలు ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించిం దని, విభజన అనంతరం నిలిచి పోయిన అలాంటి ఉత్తమ సంప్రదాయాన్ని తిరిగి ప్రారం భించాలని సోమసుందర్ డిమాండ్ చేశారు. జిల్లా స్థాయిలో ఎలక్ట్రానిక్ మీడియా ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాన్ని ఎన్.టి.వి. స్టాఫ్ రిపోర్టర్ పి. మల్లికార్జున రావు కు, ఉత్తమ వీడియో జర్నలిస్ట్ పురస్కారాన్ని టివి 5 గౌస్ కు , తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉత్తమ జర్న లిస్ట్ పురస్కారాన్ని ఎ.బి.ఎన్. విలేఖరి పొలడుగు సతీష్ కు ప్రదానం చేశారు. తొలుత గంధం సురేష్ చిత్రపటానికి పాత్రికేయులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు స్వాగతం పలికారు. కార్యక్ర మంలో ఎ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వి. లక్ష్మయ్య, సిటి కేబుల్ న్యూస్ ఎడిటర్ వై.ఎన్.వి. రమేష్, సీనియర్ పాత్రికేయులు బూర్గల భాను శ్రీనివాస్, యద్దనపూడి సుబ్బారావు, మైలవరపు రవికిరణ్ , పెద్దోజు మురళీ, పాలచర్ల రవీంద్రనాథ్, ఆకుల రామ్ ప్రసాద్, చింతకాయల దొరబాబు, సి.హెచ్. భాను ప్రకాష్, తదితరులు మాట్లాడుతూ గంధం సురేష్ సేవలను గుర్తు చేశారు.పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ మీడియా రంగంలో తమ కృషిని గుర్తించి గంధం సురేష్ స్మారక ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాన్ని ప్రదానం చేసిన తాడేపల్లిగూడెం ప్రెస్‌క్లబ్‌కు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

విశాలాంధ్ర -భీమవరం: ఇండియా కూటమిని గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని, ప్రజా కంటకులను ఇంటికి పంపాలని భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్ అన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో గ్రామీణ యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరగా వారికి అంకెం సీతారామ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నైపుణ్యాలు పెంపొందించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందిస్తామన్నారు. పరిశ్రమ లను విరివిగా తీసుకుని వస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన చిన అప్పారావుతోట, బేతనీపేట, రెడ్డి కాలని తదితర ప్రాంతాల్లో కాంగ్రెసు, సిపిఎం శ్రేణులతో కలిసి ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేసి కాంగ్రెస్ అభ్యర్థు లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో

భాగంగా ప్రజా నాట్య మండలి కళాకారులు మోడీ ఆకృత్యాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి ఓటర్లను ఆకర్షించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.వైకుంఠం, గుండె సురేష్, పిట్ట వినోద్, గేద్దం అబ్రహం, నల్లి రాజేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు, జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్, రాష్ట్ర కార్యదర్శి దుండి రవివర్మ, భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు మణికంఠ ముత్యం విజయకుమార్, పొకర్ల బాబ్జి, కురెళ్ళ సాయి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతాప్‌ను గెలిపించండి

విశాలాంధ్ర- చాట్రాయి :నూజివీడు వైసిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న ప్రతాప్ అప్పారావు గెలిపించాలని మాజీ శాసన సభ్యులు చిన్నం రామకోటయ్య కోరారు. బుధవారం మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో వైసిపి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గం స్థానిక పరిస్థితుల పట్ల ప్రజా సమస్యల పట్ల పరిపూర్ణమైన అవగాహన కలి

గిన అనుభవజ్ఞుడైన ప్రతాప్ అప్పారావును గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో చాట్రాయి గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కామినేనిని గెలిపించండి

విశాలాంధ్ర - కైకలూరు : ఎన్ డీ ఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్ల మెంటు అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, ఎన్ డీ ఏ కూటమి కైక లూరు అసెంబ్లీ

అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ విజయాన్ని కోరుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కైకలూరు పట్టణంలో మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు సతీమణి స్వర్ణ కుమారి ఆధ్వర్యంలో బైపాస్ రోడ్, దానగూడెం రోడ్,వైయస్సార్ నగర్, దాన గూడెం కాలనీ ప్రాంతాలలో కార్యకర్తలతో ప్రచారం చేసారు.దాన గూడెం కాలనీలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలను వేసి, గ్రామస్తులందర్నీ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెన్మత్స త్రినాధరాజు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పూలరాజి, జనసేన నాయకులు కొల్లి బాబి, చలమలశెట్టి శివపార్వతి, మాజీ జెడ్పిటిసి విజయలక్ష్మి, కైకలూరు జడ్పిటిసి కురెళ్ళబేబీ, కైకలూరు గ్రామ సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

కామినేనికి మద్దతుగా విక్టరీ వెంకటేష్

విశాలాంధ్ర -కలిదిండి: మాజీ మంత్రి, కైకలూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌కు మద్దతుగా విక్టరీ వెంకటేష్ పాల్గొన్నారు. బుధవారం కలిదిండి ఎన్డీఏ కార్యాలయం నుండి ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన డాక్టర్ కామినేని శ్రీనివాస్ కమలం గుర్తుపై ఏలూరు ఎంపీ అభ్యర్థి అయిన పుట్ట

మహేష్ కుమార్ యాదవ్ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపిం చాలని కోరారు. కలిదిండి సెంటర్, పడమట పాలెం, సానా రుద్రవరం, కోరుకొల్లు, వేమవరపాడు, తామరకొల్లు, ఆచవరం, మీదగా కైకలూరు ర్యాలీగా తరలి వెళ్లారు. విక్టరీ వెంకటేష్ అభిమానులు ,టిడిపి, జనసేన నాయకులు, బిజెపి నాయకులు ర్యాలీగా తరలి వెళ్లారు.

మరోసారి మోసపోకండి

విశాలాంధ్ర-చాట్రాయి :ఒక్క అవకాశం ఇవ్వండి అని జగన్మోహన్ రెడ్డి మాట నమ్మి గెలిపించి నందుకు ప్రజలు మోసపోయా రని మరోసారి మోసపో వద్దని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవా రెడ్డి కోరారు. బుధవారం మండల

కేంద్రమైన చాట్రాయి గ్రామంలో తెలుగు దేశం పార్టీ ఇంటింటా ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా మందపాటి మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులకు ఉన్న 28 రకాల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసారని గుర్తు చేశారు.ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన కొలుసు పార్థసారథి మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని పరిపాలన పట్ల ప్రజా సమస్యల పట్ల పరిపూర్ణమైన అవగాహన ఉన్న వ్యక్తికి అన్నారు. సైకిల్ గుర్తు కిటటు వేసి ఎమ్మెల్యేగా పార్థసారథిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధా సాగర్

విశాలాంధ్ర - కాజులూరు : పార్లమెంట్ అసెంబ్లీ సాధారణ ఎన్నికలు నిర్వహణకు సంబంధించి ఈనెల 13వ తేదీన ప్రత్యక్ష పోలింగ్ ఉన్నందున పోలింగ్ విధుల్లో కొనసాగుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు రోజులు ముందుగా పోస్టల్ బ్యాలెట్ సౌలభ్యాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా బుధవారం రామచంద్రపురం నియోజవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్ సుధా సాగర్ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా అమలాపురం బాలుర ఉన్నత పాఠశాలలో సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగపు సెక్షన్ అధికారులు టీ వైద్యనాథ్ శర్మ, పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

ఇండిపెండెంట్ అభ్యర్థి మంగతాయారు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని రాజోలు అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థి పోతుమూడి అలివేలు మంగతాయారు అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని తాటిపాక, ములికిపల్లి, ఈదరాడ, మగటపల్లి, మలికిపల్లి తదితర గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి సీసీ కెమెరా గుర్తు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు ఉపాధి అవకాశాలు లేక ఎక్కువమంది ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్ళి అవస్థలు పడుతున్నారు అన్నారు. విద్యావంతురాలైన తాను నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కోసం ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు.

యదేచ్ఛగా జూదాలు పట్టించుకోని పోలీసులు

విశాలాంధ్ర - జగ్గంపేట : అది ఒక గ్రామ సచివాలయం ఆ సచివాలయంలో మహిళా పోలీసు ఉంటారు. అటువంటి మహిళా పోలీస్ విధులు నిర్వహించే సచివాలయం ఎదురుగా యధేచ్ఛగా జూదాలు ఆడుతున్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో మహిళా పోలీసులను నియమించారు. గత కొన్ని రోజులుగా జగ్గంపేట మండలం వెంగయ్యమ్మపురం గ్రామంలోని యువకులు సచివాలయం ఎదురుగా బొమ్మ బొరుసు, పేకాట ఆడుతున్న పోలీసు అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మహిళా పోలీసు ఎదురుగానే బొమ్మ బొరుసు, పేకాట జరుగుతున్న ఆమె ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జుదాలను నివారించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయంపై మహిళా పోలీసును ప్రశ్నించగా 15 రోజుల క్రితం ఎస్సై నాగార్జున రాజుకు ఫిర్యాదు చేశానని వారు వచ్చే సమయానికి జుదగాళ్ళు ఉడాయించారని, ఆతరువాత మరలా ఫిర్యాదు చేయలేదన్నారు.

ముగిసిన వేగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో గ్రామ దేవత వేగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారంతో వైభవంగా ముగిసాయి. ఆఖరి రోజున అమావాస్య కావడంతో ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు మూల విరాట్‌కు రజత కవచ అలంకరణ చేసి సర్వదర్శనాలు కల్పించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈవో దాట్ల వెంకట సుబ్రహ్మణ్య వర్మ జాతర మహోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమా రామలింగేశ్వర కోలాట భజన ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ సేవా సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మోడీ విధానాలు దేశానికి తీవ్ర నష్టం

కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

విశాలాంధ్ర - అమలాపురం : ప్రధాని నరేంద్రమోడీ విధానాలు దేశ అభివృద్ధికి తీవ్ర నష్టం కలుగ జేస్తున్నాయని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు ఆరోపించారు. అమలాపురంలో బుధ వారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మోడీ విధానాలు కార్పొరేట్‌లకు కొమ్ము కాస్తూ దేశ నికి దేశ ఆర్థిక రంగానికి నష్టం కలగ జేస్తోందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో మళ్ళ పెట్టె చంద్రబాబుతో జత కట్టి మరోసారి ఆంధ్ర ప్రదేశ్ ప్రజల్ని మోసగించేందుకు మోడీ కుట్ర పన్నాదని విమర్శించారు. లెఫ్ట్ ఐడియాలజీ కలిగిన పవన్ ఎన్‌డిఏతో జతకట్టడం విడ్డురం అన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి 350 స్థానాల కంటే అధికంగా సాధించి రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకానుందని రుద్రరాజు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నోటా కంటే తక్కువ ఓట్లు వున్న బిజెపికి 6 ఎంపీ స్థానాలు ఇవ్వడం మరింత దారుణమని గిడుగు అన్నారు. కేంద్రానికి పలు బిల్లులకు మద్దతు ఇచ్చిన వైసీపీ కూడా దోషే అన్నారు. సమావేశంలో అమలాపురం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జంగా గౌతమ్, అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అయితాబత్తుల సుభాషిణి, ముమ్మి డివరం అభ్యర్థి పాలేపు ధర్మారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీకట్ల అబ్బాయి, కొత్తూరి శ్రీనివాస్, యార్లగడ్డ రవీంద్ర, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబీ, సీపీఐ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు, సీపీయం నాయకులు కారెం వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

పాలీసెట్ ఫలితాల్లో అక్షర విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - జగ్గంపేట : పాలీసెట్ ఫలితాల్లో జగ్గంపేట అక్షర కళాశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల కరస్పాండెంట్ ఆళ్ల రవి కిశోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో కళాశాలకు చెందిన సంద్రపు నవ్య దుర్గ ఉత్తమ ప్రతిభ కనబరిచిందన్నారు. 120 మార్కులకు 113 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 232 ర్యాంకు సాధించిందని, దుర్గను కళాశాల ప్రిన్సిపాల్ చక్రధర్, యాజమాన్యం అభినందించారు.

మద్యం సేవించిన వారికి పోలింగ్ కేంద్రాల్లో ప్రవేశం లేకుండా నియంత్రించాలి

ఎన్నికల కమిషన్‌కు పౌర సంక్షేమ సంఘం వినతి

విశాలాంధ్ర - కాకినాడ : మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ఎంత ప్రమాదమో మద్యం సేవించి పోలింగ్‌కు రావడం అంతకు మించిన చేటని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. మద్యం సేవించి పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఏజంట్లను శ్రేణులను పూర్తిగా నిషేధించాలని మద్యం సేవించిన వారు పోలింగ్ కేంద్రాల వద్ద సంచరించ కుండా మే 13న ట్రాఫిక్ రోడ్స్‌లో ప్రత్యేక బృందాలతో బ్రీత్ ఎనలైజర్ తనిఖీల నిర్వహణ ముమ్మరం చేయాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. పోలింగ్ బూత్‌లకు 100మీటర్ల దూరంలో వేచి వుండే పార్టీ శ్రేణులు అభ్యర్థుల వ్యక్తులు సమూహంగా లేకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. మద్యం సేవించి తిరిగే వారిని అదుపులోకి తీసు కోవాలని పౌర సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు డిమాండ్ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయడానికి మద్యం సేవించిన వ్యక్తులు ప్రవేశించి తాగిన మైకంలో ఐవిఎం మెషిన్ ధ్వంసం చేసిన ఘటనలు జరుగుతు న్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వారిపై ప్రజాప్రాతి నిధ్య చట్టం భారతీయ శిక్షా స్మృతి సెక్షన్ 353 ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా స్లమ్ ప్రాంతాల్లో సారా, మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు సేవించి తిరిగే వారిని కట్టడి చేయాల్సిన అవసరం వుందన్నారు.

ఈవీఎంలకు పటిష్ట భద్రత

ఆర్వో వెంకటరావు ఆదేశం

విశాలాంధ్ర - కాకినాడ : పోలింగ్ అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె వెంకటరావు బుధవారం ఆదేశించారు. నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యకుమారి, ఇతర అధికారులతో కలిసి జేఎన్‌టీయుకే ఆవరణలోని సివిల్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లను సందర్శించారు. సిటీ పరిధిలో 234 పోలింగ్ బూత్‌లలో జరిగే ఓటింగ్ అనంతరం మే 13వ తేదీ సాయంత్రం ఈవీఎంలను తరలించే జేఎన్‌టీయుకే వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను అధికారులతో కలిసి సమీక్షించారు. ఆయా పోలింగ్‌స్టేషన్ల నుంచి తీసుకు వచ్చే ఈవీఎంలు, ఇతర సామాగ్రి కోసం 15 రిసీవింగ్ కౌంటర్లను ఏర్పాటు చేసే అంశంపై చర్చించారు. వాటికి పటిష్ట భద్రత కల్పించడంతో పాటు అక్కడ విధుల్లో ఉండే ఎన్నికల ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కల్పించాల్సిన సౌకర్యాలపై ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈ రమేష్‌బాబు, ఇతర అధికారులు ఉన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర - యానం : కేంద్ర పాలిత యానాం నియోజవర్గంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కనకాలపేటలోని గోదావరి గుండా తరలించేందుకు మద్యం నిల్వ ఉంచారని, మంగళవారం అర్ధ రాత్రి సమయంలో సమాచారం అందడంతో ఎస్ఐ మురుగానందన్ నేతృ త్వంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. దీంతో అక్కడ గోదావరి గట్టున నిల్వఉంచిన 420 (180ఎంఎల్) గ్రీన్ స్టోన్ బ్రాండీ మద్యం బాటిళ్లను స్వాధీ నం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.40,320లు ఉంటుందని వీటిని యానాం ఎక్సైజ్ శాఖకు అప్పగించామని పోలీసులు తెలిపారు.

నాడు తండ్రి, నేడు కొడుకు హయాంలో మాత్రమే అభివృద్ధి

విశాలాంధ్ర - రాజానగరం, సీతానగరం : నాడు తమ తండ్రి జక్కంపూడి రామ్మోహనరావు నేతృ త్వంలో గ్రామాలు అభివృద్ధి చెందగా తిరిగి మరల నేడు తన హయాంలో మాత్రమే అభివృద్ధి పరుగులు తీసిం దని నియోజకవర్గ అసెంబ్లీ వైసిపి అభ్యర్థి జక్కంపూడి రాజా ఇంద్ర వం దిత్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా రామస్వామి పేట, పల్లకడియం, పాత తుంగ పాడు, కొత్త తుంగపాడు గ్రామాల్లో మంగళవారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సార్వత్రిక ఎన్ని కల్లో మరో సారి రాజానగరంలో తిరిగి వైసిపి జెండా ఎగం^డా ఖాయమన్నారు. జగన్మోహన్ రెడ్డి అవలంభించిన సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరా యని, వైసీపీ మ్యానిఫెస్టోలో రూపొందించిన అంశాలను ప్రజలకు వివరించారు. బ్యాలెట్ పేపర్లో ఒకటో నంబర్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిం చాల ని విజ్ఞప్తి చేశారు. స్థానిక నాయకులు గజమాలలు వేసి శుభాకంక్షలు తెలిపారు. వైసీపీ నాయకులు గండి నానిబాబు, ఆయా గ్రామాల నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి : కన్నబాబు

విశాలాంధ్ర - కరప : పేదల సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని కాకినాడ రూరల్ శాసనసభ్యుల కురసాల కన్నబాబు పేర్కొన్నారు. కరప మండలం వలసపాకల, కరప గ్రామాలలో పార్లమెంట్ అభ్యర్థి చల మలచెట్టి సునీల్, కన్నబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్పిటిసి యాళ్ళ సుబ్బారావు, ఎంపీపీ శ్రీలక్ష్మి సత్తిబాబు, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్, వైస్ ఎంపీపీ భీమన్న, నెడ్ క్యాఫ్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి రాఘవులు, చింత ఈశ్వరరావు ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పం చులు, నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థి సునీల్ మాట్లాడుతూ కరప మండలంలో ప్రతి గ్రామా నికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట తప్పని మడం తిప్పని మనిషని,చంద్రబాబు నాయుడు, ప్రజలను వంచన చేస్తారని అన్నారు. కన్నబాబు మాట్లాడుతూ జండాలతో జతకట్టి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ఓటమితో వస్తున్నారని వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నాటి మాట ... నేడు నిజం

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో మాజీ సర్పంచ్ కల్లూరి హైమవతి , రామ శాస్త్రి తనయుడు వైకాపా నాయకులు కల్లూరి సుబ్రమణ్యం దళి తుల స్మశాన వాటికకు దాదాపు 40 లక్షల రూపాయల విలువ చేసే అర ఎకరం పొలాన్ని అంద జేశారు. నాడు తన తల్లి సర్పంచ్‌గా చేసిన సమయంలో ఇచ్చిన హామీ మాట మేరకు గ్రామం లోని దళితులు శ్మశాన వాటికకు నేడు స్థలాన్ని ఇవ్వటంతో, గ్రామంలోని ఎస్సి వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. అలాగే ఇటీవల ఆ స్థలం వరకు ఎస్సి వర్గాల ప్రధాన సమస్యగా ఉన్న శ్మశాన వాటిక సీసీ రోడ్ నిర్మాణాన్ని గ్రామం లోని ఎస్సి వర్గాలు పార్టీలకు ఆతితంగా కోరిన మేరకు తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు చొరవతో పూర్తి చేశారు. ఎంపీపీ పోసిరాజు, గ్రామ స్థులు వైకాపా నాయకులు నరాలశెట్టి వెంకట్రావు, మండల ఎస్సి సెల్ నాయ కులు సిర్రా గంగారావు తదితరులు ప్రోత్సాహం తో కల్లూరి సుబ్రహ్మ ణ్యం వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి సమక్షం లో వైకాపా పార్టీ లోకి వచ్చిన సంగతి తెలిసిందే. గ్రామానికి కల్లూరి స్థలం అందించిన చర్యల పట్ల పార్టీలకు అతీతంగా దళితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కల్లూరి అందించిన స్థలం మంగళ వారం నుండే వినియోగం లోకి వచ్చిందని, మొత్తం మీద పెద్దేవం లో కలగా మిగిలిన శ్మశాన వాటిక స్థలం, అక్కడకు దారి పూర్తి అయిందని ఎస్సి సెల్ అధ్యక్షులు సిర్రా గంగరావు అన్నారు. తీగిరిపల్లి ప్రసాద్, తీగిరిపల్లి గోపి తదితరులు కల్లూరికి ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సీతానగరం: ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు. మండలంలో రఘుదేవ పురం గ్రామ పంచాయితీ పరిధిలో డాక్టర్ సత్యం రమేష్ బాబు ఇంటి వద్ద బుధవారం ప్రభుత్వాసుపత్రి వైద్యులు ఎన్ఎస్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ హెన్రీడన్ కంట్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రాజు, సురేష్ బాబు, శ్రీనివాస్, భారతి, బాల పాల్గొన్నారు.

జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి మన్నవ రఘురాం ప్రచారం

విశాలాంధ్ర - రాజమండ్రి: రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే జై భారత్ నేషనల్ పార్టీని గెలిపించాలని రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మన్నవ రఘురాం అన్నారు. రాజమహేంద్ర వరం రూరల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ జై భారత్ నేషనల్ పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి వివరించారు. జై భారత్ నేషనల్ పార్టీ అధికారంలో కి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంద న్నారు. వైసిపి పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి తనన్ను గెలిపించాలని కోరారు. ప్రచారంలోఎక్కడికి వెళ్ళినా ప్రధాని నుంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే గా రూరల్ లో నేనే గెలుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి మహిళలు, జై భారత్ నేషనల్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర- తాళ్లపూడి: కొవ్వూరు నియోజకవర్గంలో పోటీలో ఉన్న కూటమి అభ్యర్థి ముప్పిడి వెంక టేశ్వరరావును రాజ మండ్రి ఎంపీ ఉమ్మడి అభ్యర్థిని పురంధేశ్వరిని ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ తాళ్ళపూడి అన్నదేవరపేట గ్రామాల్లో టీడీపీ జనసేన, బిజెపి నాయ కులు ప్రచారం సాగిస్తున్నారు. తాళ్ళపూడిలో మణికంత, కలిశెట్టి నాయుడు అన్నదేవరపేట యువగళం నాయకులు సత్యేంద్ర, భరత్ ఉన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయండి

తహశీల్దార్‌కి వినతి పత్రం అందించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - రాజా నగరం : భూ యాజమాన్య హక్కు చట్టంతో రైతుల గుండెల్లో గుబులు పట్టుకుం దని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మండపేట నియోజకవర్గ పరిశీలకులు గంగిశెట్టి చంటిబాబు అన్నారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తక్షణమే రద్దు చేయాలంటూ పట్టుపట్టారు. మండలకేంద్రమైన రాజానగరం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్ కి టీడీపీ నేతలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం స్థానిక విలేకరులతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చాంటిబాబు మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ -2022(ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టం)తో ప్రజల ఆస్తులకు రక్షణ కరువుతుందని మండిపడ్డారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చట్టం అమలుతో రైతాంగంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని అవేదన వ్యక్తం చేశారు.తమ పూర్వీకులు నుండి వారసత్వంగా సంక్రమించిన, స్వార్జితమైన భూములు, భవనాలు, ఇతర ఆస్తులపై ప్రస్తుత యాజమాన్య హక్కులు అతి సులువుగా అన్యాక్రాంత అయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. టైటిల్ రిజిస్ట్రేషన్, ల్యాండ్ అపిలేట్ అథారిటీల నియామక సూత్రాలు, వివాదాల రిజిష్టర్ నిర్వహణ, యాజమాన్య హక్కుల వివాదాల పరిష్కారంలో సివిల్ కోర్టుల పాత్రను పూర్తిగా తొలగించటం సరికాదని దుయ్యబట్టారు.రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ఒరిజనల్ పత్రాలను యజమానులకు అందించకపోవటం పై ఎద్దేవా చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే తమ పోరు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీలపాల ఆరవరాజు, కొణతం నరసింహరావు,మునసా అప్పారావు, దాకారపు బురయ్య,పిడుగు సురేష్, గొంతెన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఎమ్మెల్యే కృషి

విశాలాంధ్ర - అనపర్తి : నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కుమారుడు డాక్టర్ సత్తి గౌతమ్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.అనపర్తి శివారు కొత్తూరు లో గౌతమ్ రెడ్డి ఇంటింటికి వెళ్ళి ఐదేళ్ళ పాలనలో సిఎం జగన్ అమలు చేసిన పథకాలు ప్రజ లకు వివరించి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. మళ్ళీ వైసిపి ప్రభుత్వ అధికారులకు వస్తేనే అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో సత్తి గంగిరెడ్డి, సత్తి సత్తిరెడ్డి , పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - అనపర్తి : నియోజకవర్గ ం అనపర్తి లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై శ్రీనివాసరావు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. శ్రీనివాసరావు స్థానిక మెయిన్ రోడ్డు, మార్కెట్ ప్రాంతాల్లో దుకాణాల వద్దకు వెళ్లి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

రైతులను ఆదుకునేది వైసీపీనే

విశాలాంధ్ర - ఆత్రేయపురం : హైదరాబాద్ బషీర్ బాగ్‌లో రైతులపై కాల్పులు చేయించి, వ్యవసా యం దండగ అన్న నాయ కుడు చంద్రబాబు అని, రైతుల పంట లకు ఇన్సూరెన్స్ పెట్టి పంట నష్టపోతే అదే సంవత్స రంలో నష్టపరిహారం అందేలా చూసింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం సంభవించిన ఈదురుగాలులతో కూడిన వర్షం వలన ఆత్రేయపురం మండలం అంకంపాలెం, నార్కేడ్ మిల్లి, రావుల పాలెం మండలం కొమరాజులంక గ్రామాలలో దెబ్బతిన్న అరటి పంటలను చిర్ల జగ్గిరెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం అందేలా బాధ్యత తీసుకుంటానని, ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వలన సంక్షేమ పథకాలు అందించడానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే రైతులకు నష్టపరిహారం అందిస్తామని తెలియచేశారు. రైతుల వెంటే వైసీపీ ఉంటుంది అని అన్నారు.

వైఎస్ జగన్ చేతల మనిషి

ఎన్ఆర్ఐ నాగార్జున రెడ్డి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటల మనిషి కాదు, చేతల మనిషి అని ఎన్ఆర్ఐ నాగార్జున రెడ్డి వ్యాఖ్యా నించారు. మండలంలోని లింగం పర్తి గ్రామంలో వైసీపీ అభ్యర్థి వరు పుల సుబ్బారావు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్ విజయానికి 250 మంది ఎన్నారైలు వివిధ దేశాల నుండి వచ్చి ప్రచారం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం 175 కంపెనీలతో ఎంఓయూలు చేస్తుందని తద్వారా 2 లక్షల 50 వేల మంది యువతకు ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. ఇంగ్లీష్ మీడియం వ్యతిరే కించిన చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారారని ఆయన వ్యాఖ్యా నించారు. నాలుగు రోజులుగా ప్రజలతో మమేకమై జగన్ ప్రభుత్వం పై అభిప్రాయాలను సేకరించగా ప్రజలు నుంచి మంచి స్పందన వచ్చిందని ఆ మాటలు విన్న నాకు ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. కాకి నాడ, రాజమండ్రి, పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో ప్రచా రం నిర్వహించామని అన్నారు. ఆయన వెంట వివిధ దేశాల నుండి వచ్చిన మరో 12 మంది ఎన్నారైలు ఉన్నారు.

కూటమి పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పెరవలి : మండలంలో గల పలు గ్రామాలలో బుధవారం కూటమి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఈఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా కూటమి పార్టీల అభ్యర్థులను జరగబోయే ఎన్నికలలో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

ఇంటింటా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పెదపూడి : ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటేసి గడప వద్దకే పాలన పథకాలు తీసుకొచ్చిన జగనన్న రుణం తీర్చుకుందాం. అని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి అన్నారు. జి మామిడాడ గ్రామంలో మంగళవారం సత్తి ఆదిలక్ష్మి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో మంచి జరిగిన ప్రతి కుటుంబం కృతజ్ఞతగా ఫ్యాను గుర్తుకు ఓట్లేసి మళ్లీ సీఎంగా జగనన్నను గెలిపించుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరు వైఎస్సార్సీపీ వైపే ఉన్నారన్నారు. జగన్నన్నను ముఖ్యమంత్రిగా పట్టంకట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో గత ఐదేళ్లలో అందించిన సంక్షేమ ఫలాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, అనపర్తి జెడ్పీటీసీ సభ్యురాలు సత్తి గీతా వరలక్ష్మి, సర్పంచి లంక మున్ని, ఉప సర్పంచి మేడపాటి తాతారెడ్డి, పార్టీ నాయకులు ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి, మండ రాజారెడ్డి. నల్లమిల్లి వేణురెడ్డి, పప్పు చిన్నారెడ్డి, విప్పర్తి సునీత, ద్వారంపూడి బంగార్రెడ్డి, సబ్బెళ్ల మోహన్రెడ్డి, సత్తి సుబ్బారెడ్డి, ద్వారంపూడి భాస్కరరెడ్డి, ద్వారంపూడి శ్రీనివాసారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

అబద్దాలతో అధికారంలోకి రాలేరు

సినీ నటుడు గౌతమ్ రాజు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఎన్డీఏ కూటమి అబద్దాలు చెప్పి అధికారంలోకి రాలేరని సినీ నటుడు గౌతమ్ రాజు అన్నారు. బుధవారం వైకాపా వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు స్వగృహం వద్ద ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి సినీ నటుడు గౌతమ్ రాజు హాజరై మాట్లాడుతూ వైకాపా విజయానికి నా వంతు కృషిగా పనిచేస్తున్నారని వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సంక్షేమ పథకాలతో పాటు వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి పథకం నేరుగా ఇంటికి వెళ్లే విధంగా ఏర్పాటు చేస్తారని అన్నారు. సినిమా ఇండస్ట్రీ కూడా ఆంధ్రప్రదేశ్‌కు రావాలని దాని ద్వారా రెవెన్యూ లబ్ధి చెందుతుందన్నారు. అలాగే కాకినాడ జిల్లా వాసిగా ఎమ్మెల్యేల గెలుపు కృషి చేస్తానని తెలిపారు. మళ్లీ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టడం తథ్యమని 13వ తారీఖున జరిగే ఎన్నికల్లో వంగా గీత, చలమలశెట్టి సునీల్ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, అమీనాబాద్ సర్పంచ్ మణికంఠ, వైకాపా నాయకుడు ఆదిమూలం గంగాధర్, కల్కి, రమణ పాల్గొన్నారు.

Format C-I

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **DONGA SATYA RAM**
Union
S/o. CHANDRA RAO, D.NO. 3, PERURUVILLAGE, ALLAVRAM MANDAL. Dr. B.R Ambedkar Konaseema District

Name of political party: **INDEPENDENT**

Name of Election : **Legislative Assembly, Andhra Pradesh**

Name of Constituency: **No:43, MUMMIDIVARAM ASSEMBLY CONSTITUENCY.**

I **DONGA SATYA RAM** a candidate for the above mentioned election, Declare for Public information the following details about criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No	Name of Count	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of fence(s)
1	Judicial First Class Magistrate Court Amalapuram	**Cr. No. 514/2023**	Pending	304-11 IPC,180,181 MV ACT, I am Alleged as the owner of an accident vehicle.
2	Judicial First Class Magistrate Court, Razole	**Cr. No. 260/2022**	Pending	8 (C) RAW 20 (b) (II) (C) of NDPS ACT. 1985, Allegation of custody of Ganja.

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
Nil	Nil	Nil	Nil
Nil	Nil	Nil	Nil
Nil	Nil	Nil	Nil

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll. In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **DONGA SATYA RAM**
Contesting Candidate of INDEPENDENT
for 43, MUMMIDIVARAM ASSEMBLY CONSTITUENCY

Format C-1

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidate and up to two days before the date of poll
(For Candidate to publish in news papers, TV)

Declaration about criminal cases:

(As per the judgment Dt.25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others Vs Union of India and other)

Name and Address of Candidate: **AITHABATHULA SUBHASHINI**
W/O.KUMAR SINGH, D.No.5-4-58/12,
Surya Nagar,Amalapuram Municipality,
Dr.B.R.Ambedkar Konaseema District,
A.P. 533201

Name of the Political Party: **INDIAN NATIONAL CONGRESS PARTY**
(Independent candidate should write "Independent" here)
Name of the Election: **GENERAL ELECTIONS-2024**
Name of the Constituency: **44- AMALAPURAM ASSEMBLY CONSTITUENCY (S.C.)**
I, **AITHABATHULA SUBHASHINI,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending criminal cases.

Sl. No	Name of the Court	Case No. and Status of case (s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	A.J.F. C. Magistrate-Amalapuram	Cr.No.44/2023, Uppalaguptam P.S. Dr.B.R.A.Konaseema District.	U/S.341, 143 r/w 149 I.P.C. 1.Weongful restraint(349 I.P.C) 2.Member of Unlawful Assembly (143 I.P.C) 3.Member of Unlawful assembly to commit an offence (149 I.P.C)

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

S. No	Name of Court & Date(s) of O(rder(s)	Description of Offence(s) & Punishment imposed	MAXIMUM PUNISHMENT IMPOSED
1	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to council of states or election to legislative council by MPs, mention the election concerned in place of name of constituency.

Format C-2

(For political party to publish in website, Newspaper, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgment Dt.25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others Vs Union of India and other)

Name of the Political Party: **INDIAN NATIONAL CONGRESS PARTY**

Name of the Election: **GENERAL ELECTIONS-2024 to A.P. Legislative Assembly**

Name of the State/UT: Andhra Pradesh

S.No.	Name of Constituency	Name of Candidate	(A) Pending Criminal Cases		(B) Details about cases of conviction for criminal offences		
			Name of Court, Case No. & Status of the Case(s)	Sections of the Acts concerned & brief Description of Offence(s)	Name of Court & Date (s) of Order(s)	Description of Offence(s) & Punishment Imposed	Maximum Punishment imposed
1	Amalapuram	Aithabathula subhashini	Cr.No.44/23 U/S. 341,143, r/w 149 IPC	Wrongful restraint Member of Unlawful Assembly Member of Unlawful Assembly to commit offence.	Nill	Nill	Nill

In the case of election to council of States or election to Legislative Council by MLA, mention the election concerned in place of name of Constituency.

Sd/- **AITHABATHULA SUBHASHINI**
44- AMALAPURAM ASSEMBLY CONSTITUENCY (S.C.)

పౌరసత్వంలోని ప్రాథమిక అంశం ఓటు హక్కు

కలెక్టర్ హిమాన్స్ శుక్లా

విశాలాంధ్ర - అమలాపురం : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది పౌరసత్వం ప్రాథమిక అంశమని, ప్రభుత్వ పాలన వ్యవస్థలలో పాలక వర్గాలను ఎంపిక చేసుకోవడంలో

ఓటు హక్కు కీలక భూమిక పోషిస్తుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా అన్నారు. ప్రిసై డింగ్ అధికారి పోలింగ్ నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా కీల కంగా వ్యవహరించాలన్నారు. పోలిం గ్‌కు ముందు రోజే పిఓ పోలింగ్ సిబ్బందితో సమావేశం పెట్టుకొని వారికి విధులు కేటాయిం చాలన్నారు. ఏపీవో మార్క్ చేయబడిన ఓటర్ జాబితాలో పేర్లు పరిశీలించి పేరు ఉన్నవో గుర్తింపు కార్డును పరిశీలించి ఓటింగ్‌కు అనుమతించాలన్నారు. వెబ్ కెమెరా ఓటింగ్ కంపార్ట్మెంట్ వద్ద ఉండకుండా జాగ్రత్తలు వహించా లన్నారు. సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియను విభిన్న కోణాలలో నిశితంగా పరిశీలించి సాధారణ పరిశీలకులకు పోలింగ్ అనంతరం నివేదికను అందించాలన్నారు.

వివి ప్యాట్ : వివి ప్యాట్ విండోలో ఓటు వేసిన అభ్యర్థి వరుస నెంబరు, పేరు, గుర్తును చూపుతూ ఒక పేపర్ స్లిప్పు జనరేట్ అయ్యి ఏడు సెకండ్ల పాటు కనిపించి పేపర్ స్లిప్ ఆటో మేటిక్‌గా కట్ కాబడి వివి ప్యాట్ యొక్క డ్రాప్ బాక్స్‌లో పడిపోతుం దన్నారు. మాక్ పోల్‌లో బ్యాలెట్ యూనిట్‌లో ప్రతి బటన్ నొక్కి ఓటు నిర్దేశిత అభ్యర్థులకు పడు తున్నది లేనిదీ గమనించాలన్నారు.

ఎన్నికల విధులకు శిక్షణ ఐపిఎస్ అధికారులు

విశాలాంధ్ర - కాకినాడ : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న సందర్భంలో రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయ ఉత్తర్వుల మేరకు హైదరాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీలో శిక్షణలో వున్న ట్రైనీ ఐపిఎస్ పోలీసు అధికారులు ఎన్నికల విధులు

కాకినాడ జిల్లాలో నిర్వహించు నిమిత్తం జిల్లా ఎస్పీకి బుధవారం రిపోర్ట్ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వారికి కాకినాడ జిల్లా భౌగోళిక, రాజకీయ, సామాజిక పరమైన అంశాలను వివరించి ఈ ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహించే పోలీసు విధుల్లో మీరంతా స్వయంగా పాల్గొని నేర్చుకొనే అనేక అంశాలు భవిష్యత్తు ఉద్యోగ నిర్వహణలో తోడ్పడగలవని వారికి ఉపదేశించారు. ఈ ఎనిమిది ట్రైనీ శిక్షణ పోలీసు అధికారులను జిల్లాలోని కాకినాడ, పెద్దాపురం పోలీసు సబ్ డివిజన్ ప్రాంతాలకు ఎన్నికల విధులు నిర్వహణలో భాగంగా కేటాయిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి 'బండి'ని గెలిపించండి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్
- నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా మహిళల హారతులు

విశాలాంధ్ర-ఏలూరు: ప్రజా సమస్యలపై పోరాడే ఏలూరు నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావును గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని గూడ్స్ షెడ్ రోడ్డు, పాండురంగ పేట, జాతీయ రహదారి, మినీ బైపాస్ రోడ్డు, రామకృష్ణాపురం,పోస్టల్ కాలనీ, జూట్ మిల్ సెంటర్, చిట్టి వలస పాకలు, పవర్ పేటతో పాటు పలు ప్రాంతాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురంలో జరిగిన ప్రచారంలో మహిళలు బండి వెంకటేశ్వరరావుకు హారతి పట్టారు. అనంతరం పలుచోట్ల జరిగిన ప్రచార సభలలో దేగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు డబల్ ఇంజన్ సర్కారు వస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని చెబుతున్నారని చంద్రబాబు హయాంలో డబల్ ఇండియన్ సర్కారే ఉందని ఆ ఐదు సంవత్సరాలు ఏం అభివృద్ధి సాధించారో తెలపాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే ప్రతి ప్రాంతం మరో మణిపూర్ చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీకి అన్ని దేశాలు తిరగటానికి సమయం ఉంటుందని, ఢిల్లీ పక్కనే ఉన్న మణిపూర్ సందర్శించి బాధితులకు భరోసా కల్పించే సమయం మాత్రం ఉండదని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన పార్టీ బిజెపి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇండియా కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించి దేశ, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావంతుడు, ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన వారు, కార్మిక నాయకుడు బండి వెంకటేశ్వరరావుకు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఏలూరు పార్లమెంటు అభ్యర్థి కావూరి లావణ్యకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి విజయం చేకూర్చాలని కోరారు. సిపిఎం నగర కార్యదర్శి పళ్లెం కిషోర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ తిరిగి అధికారం చేపడితే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దుచేసి హిందుత్వ ఎజెండాని ప్రత్యేకంగా ప్రవేశపెడతారని విమర్శించారు. తిరిగి అధికారం చేపట్టడానికి మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని దీనిని ప్రజలు ఓటు అనే ఆయుధంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని విమర్శించారు. ఎటుచూసిన డ్రైనేజీలు పొంగిపొర్లుతూ, దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు అనారోగ్య పాలు అవుతున్నారని అన్నారు. సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు, రాజ్యాంగ రక్షణకు, ఎన్‌డిఏ, వైసీపీ నుండి కాపాడుకోవడానికి సిపిఐ అభ్యర్థిగా తనకు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తనను గెలిపించి చట్టసభలకు పంపితే మూసివేసిన జూట్ మిల్లు తిరిగి

ప్రారంభించడానికి, నగరంలో డ్రైనేజీ సదుపాయాలు కల్పించడానికి, ఇతర ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రచారంలో సిపిఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, రూరల్ కార్యదర్శి ఉల్లింకల జయకృష్ణ, చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, సిపిఎం నగర కార్యదర్శి పళ్లెం కిషోర్,బి. జగన్నాథం, మంచెల్ల ఇస్సాకు, బళ్ల కనకదుర్గారావు, గేదెల నాగేశ్వర రావు, ఉప్పులూరి లక్ష్మి, గొర్రి స్వాతి, పాల్గొన్నారు.

సీపీఐ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గోదావరి జిల్లా సమితి

విశాలాంధ్ర-ఏలూరు: కాంగ్రెస్, సీపీఎం బలపరిచిన ఇండియా కూటమి ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచా రంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచా

రంలో సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమా రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు, కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం సీతారాం ప్రసాద్, కళింగ లక్ష్మణరావు, మండల నాగేశ్వరరావు,జిల్లా కౌన్సిల్ సభ్యులు ససపల శ్రీను, ఉల్లింకల జయకృష్ణ, కోన గొల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం

విశాలాంధ్ర -భీమవరం టౌన్: సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో జిల్లా సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానా లకు, ఈనెల 13న ఎన్నికలు జరగ బోతున్నాయి. ఇదే తరుణంలో

ఆయా రాజకీయ పార్టీల నాయ కులు ఓటర్లను మభ్య పెట్టేందుకు వివిధ రూపాల్లో వస్తువులు, నగదు, తరలించకుండా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేర జిల్లాలోని అంతర్జాతీయ రహదారులు, ప్రధాన రహదారులలో, ఎలక్షన్ కోడ్ అమలైన నాటినుండి పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు చేసి భారీ వాహనాలను, కార్లను తనిఖీ చేశారు. దీనిలో భాగంగా, మోటార్ బైకులు, కార్లు, వివిధ రకాలైన వాహనాలను, ఆర్మీ పోలీస్ బందోబస్తుతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

జగ్గంపేటలో పెరిగిన ఫ్యాన్ స్పీడ్

విశాలాంధ్ర - జగ్గంపేట/కిర్లంపూడి : సార్వత్రిక ఎన్నికలు

దగ్గర పడుతున్న నేపథ్యంలో జగ్గంపేట నియోజకవర్గంలో ఫ్యాన్ స్పీడ్ పెరిగింది. గత కొన్ని రోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట నరసింహం తన ప్రచార వేగాన్ని పెంచుతూ గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. తోట నరసింహం కుమారుడు రాంజీ, కోడలు శ్రీనిధి, కుమార్తె ప్రసూన, నియోజవర్గంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం నరసింహం స్వగ్రామమైన కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో శ్రీనిధి, ప్రసూన ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని మరలా జగన్‌ను గెలిపించాలన్నారు. సీఎం జగన్ మరోసారి అధికారం లోకి వస్తే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరిన్ని పథకాలు తీసుకువస్తారని ప్రతి ఒక్కరూ జగన్ గెలిపించే విధంగా ఓట్లు వేయాలని కోరారు.

గెలుపు మాదే - నరసింహం : వీరవరం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నరసింహం మీడియాతో మాట్లాడుతూ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే నన్ను గెలిపిస్తాయన్నారు. అలాగే నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు నియోజవర్గంలో చేసిన అభివృద్ధి పనులు గెలిపించడం జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గంలో మరొకసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా మరొకసారి

నాకు అవకాశం కల్పించడం జరుగుతుందని నిరసన భీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట బాబ్జి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసిన ట్రైనీ ఐపీఎస్‌లు

విశాలాంధ్ర-భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వచ్చిన 9 మంది ట్రైనీ ఐపీఎస్ లు బుధవారం జిల్లా కలెక్టర్ చాంబరులో కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ లతో కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన చర్యలను వివరించారు. ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు, ఎన్నికలలో ఓటర్లను ఏ విధంగా ప్రలోభాలకు గురిచేస్తారు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీమ్ ల పనితీరు, ఎన్నికల ప్రచారానికి అనుమతులు మంజూరు, ఎన్నికల వ్యయాన్ని పర్యవేక్షించడం, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాల గురించి వివరించారు. వివిధ

వార్తా పత్రికల్లో ప్రచురితమయ్యే ప్రచార ప్రకటనలు, పెయిడ్ ఆర్టికల్స్, సోషల్ మీడియా ప్రచారాలకు సంబంధించి నోటీసులు జనరేట్ చేయడం, సంబంధిత అభ్యర్థి ఖాతాలో ఖర్చును ఎలా జమ చేస్తారు తదితర విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రైనీ ఐపీఎస్ లకు వివరించారు.

ఉద్యోగులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కైకలూరు : ఈ సారి చాలా ఉత్కృష్టంగా జరుగుతున్న 2024 ఎన్నికల విధులకు హాజరయ్యే ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు, గట్టి భద్రత ఏర్పాటు చేయాలని ఆర్టీసీ వారికి మే 12, 13 తేదీల్లో తెల్లవార్లు డిస్పాచ్ సెంటర్ల నుండి ప్రధాన గ్రామాలు లేదా టౌన్‌లకు ఆర్టీసీ బస్సులు నడిపేట్టు ఆదేశాలు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ డి పిఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.వి.ఎస్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగస్తులకు పోలింగ్ స్టేషన్ దగ్గర సరైన సౌకర్యాలు మరియు సరైన ఆరోగ్యకర రక్షిత ఆహార పానీయాలు మంచిగా ఏర్పాటు చేసేలా గ్రామ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఎన్నికల సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్లు పోలింగ్ స్టేషన్ వద్దకే ఆర్వో సైన్‌తో ఖాళీ సర్టిఫికెట్‌లు అందించేటట్టుగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి ఈసారి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, ఎన్నికలకు ఆటంకాలు లేకుండా చేసి సజావుగా జరిగేలాగా చూడాలన్నారు.

చిర్రి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం : బహుళార్థక సాధనమైన పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేసి ఉభయగోదావరి జిల్లాలతో పాటు కృష్ణ, రాయలసీమ జిల్లాలకు కూడా గోదావరి నీరును అందించడానికి తాను కృషి చేస్తానని పోలవరం నియోజకవర్గం ఉమ్మడి కూటమి పార్టీ అభ్యర్థి చిర్రి బాలరాజు పేర్కొన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుట్టాయిగూడెం మండలం కొమ్ముగూడెం గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు, తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బోరగం శ్రీనివాసులు కలిసి ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ప్రజా జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముందుంటానని అన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీయే అభ్యర్థుల గెలుపు పేద వర్గాల గెలుపు

విశాలాంధ్ర - టి నరసాపురం: ఎన్డీయే అభ్యర్థుల గెలుపు పేద వర్గాల గెలుపు అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్ధూ మాదిగ తెలిపారు. మండలం అప్పలరాజుగూడెం గ్రామంలోని సూర్యనగర్, ఇందిరా కాలనీలో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం తెలుగు యువత పోలవరం నియోజకవర్గం అధ్యక్షులు గన్నెన సురేంద్రనాథ్ చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సంక్షేమాన్ని విస్మరించిన జగన్మోహనరెడ్డికి రానున్న సార్వత్రికఎన్నికల్లో పరాభవం తప్పదన్నారు. కార్యక్రమంలో టి శ్రీనివాసరావు, బాషా, నాని, పాతూరి సత్యనారాయణ, పాతూరి రామకృష్ణ, రత్నకుమార్, వాసు చౌదరి, రమేష్ మాదిగ, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మొవ్వలో తెలుగుదేశం పార్టీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - కూచిపూడి : మండల కేంద్రమైన మొవ్వలో బుధవారం తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

పామర్రు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్‌డిఏ ఓటమి అభ్యర్థి, జనసేన పార్టీ అభ్యర్థి, ప్రస్తుత పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరికి ఓట్లు వేసి గెలిపించాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పీఠం అధిష్టించడానికి ప్రతి ఓటరు తమ అమూల్యమైన ఓటర్ ఎన్‌డిఏ అభ్యర్థులకు మాత్రమే వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మండవ శ్రీకృష్ణ, సీనియర్ నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవ బుజ్జి కోటేశ్వరరావు, పొట్లూరి బ్రహ్మేశ్వరరావు, మండల వెంకట్రావు తదితరులు పాల్గొని కూటమి అభ్యర్థుల విజయానికి ప్రచారం చేశారు.

కొట్టు నైతికంగా ఓటమిని అంగీకరించినట్టే

విశాలాంధ్ర - పెంటపాడు : నియోజక వర్గంలో వైసిపి అభ్యర్థి కొట్టు సత్యనారాయణ నైతికంగా ఓటమిని అంగీకరించినట్టేనని జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం ముదునూరు, రావికుంట, పెంటపాడు, బిల్ల గుంట, బోడపాడు గ్రామాల్లో బుధవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీలతో కలిసి తన తండ్రి బొలిశెట్టి శ్రీనివాస్ విజయం కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తన తండ్రి బొలిశెట్టి శ్రీనివాస్ పేరు ఉన్న మరో బొలిశెట్టి శ్రీనివాసరావు బరిలోకి నిలిపి ఆ అభ్యర్థి ప్రచారాన్ని ఫోటో లేకుండా నెంబరు సింబల్‌తో మాత్రమే ప్రచారం చేయించి కూటమి ఓటర్లను కన్ఫ్యూజ్ చేయడానికి సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర - టి.నరసాపురం: ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని తిరుమల దేవిపేట గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఎన్డీయే కూటమి సూపర్ 6 మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు మూడు వేలు నిరుద్యోగ భృతి, స్కూలుకి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేలు, ప్రతి రైతుకు ఏటా 20 వేలు ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు 15 వందలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, బిజెపి, బలపరిచిన పోలవరం నియోజకవర్గం జనసేన అభ్యర్థి చిర్రి బాల రాజు ఎన్నికల గుర్తు గాజు గ్లాసు, బిజెపి, జనసేన పార్టీ బలపరిచిన టిడిపి ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల గుర్తు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగు దేశం,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ

వినూత్న ప్రచారం

విశాలాంధ్ర - పాలకోడేరు : రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారిన నియోజకవర్గాల్లో ఉండి నియోజకవర్గం మొదటి స్థానం ఉందని చెప్పుకోవచ్చు. దానికి కారణం టిడిపి రెబల్ అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలవడమే. ఆయన అధికార పక్షంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న సమస్య పరిష్కారం కోసం వినూత్నంగా దీక్షలు చేసేవారు. అదే కోణంలో ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి వినూత్నంగా ప్రచారం సాగిస్తున్నారు. బుధవారం పాలకోడేరు మండలం కోరుకొల్లు గ్రామంలో జరిగిన ప్రసార కార్యక్రమానికి టాపు లేని ఆటోలో ప్రసారం సాగిస్తూ అందరి దృష్టిని ఆకర్షించారు.

గ్రామంలోని ప్రతి వీధిలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి తను నమ్ముకున్న పార్టీ తనను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తను చేసిన నిస్వార్థమైన సేవలకు ప్రజలు మరచిపోకుండా తనను మళ్లీ శాసన సభ్యునిగా చూడాలని కోరికతో పోటీలో నిలవాలని కోరడంతో, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నియోజకవర్గంలోని ప్రజలు,అభిమానుల కోరిక మేరకు తను ఉండి నియోజకవర్గ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటు ముద్రను సింహం గుర్తుపై వేసి తనకు అఖండ విజయం చేకూర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలోఆయన వెంట మామిడిచెట్టి మూర్తి నందన, గొట్టుముక్కల రామచంద్ర రాజు, చెల్లంకి దుర్గా సత్యనారాయణ, అత్తిలి గణేష్, జైన సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, ముఖేష్, డివి సత్యనారాయణ, మరియు అధిక సంఖ్యలో అభిమానులుపాల్గొన్నారు.

టిడిపి మహిళల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - కాజులూరు : మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో మహిళల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాకినాడ రామారావు, న్యాయవాది సూరం శెట్టి అనిత, కోమలి వెంకటరమణ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రాష్ట్ర టిడిపి నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ కాకినాడ రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆవిర్భవించారని గుర్తు చేశారు. టిడిపి అంటే పేద బడుగు బలహీనవర్గాల పార్టీ అని వివరించారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి మద్య నిషేధం అమలు చేస్తానని మాట తప్పారని ఆయన ధ్వజమెత్తారు. అనంతరం చంద్రు వీర్రాజు చౌదరి మాట్లాడుతూ పోలవరం నిర్మాణం కోపం, మహిళల సాధికారత కోసం తెలుగుదేశం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఎన్‌డిఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

శీల గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని మండిపడ్డారు. వనమాడి మంగాదేవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అమ్మ ఒడి పథకం ఒకరికి మాత్రమే వర్తించేదని, టిడిపి ప్రభుత్వం వస్తే ఇంటిలో ఎంత మంది చదువుకున్న వారందరికీ అమ్మకి వందనం కింద రూ.15లు అందజేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సలాది సాయిబాబు వీరవల్లి గణపతి సిద్ధాంతి, బొమ్మిడి సోమలమ్మ, భూపతి సంధ్యారాణి, పోతురాజు భీమారావు, అంగర కృష్ణ అత్తిలి వెంకటరమణ పార్టీ నాయకులు మహిళామణులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత రైతులకు సాయం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్ళరేవు మండలం పటనల గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని బాధిత రైతులకు పి మల్లవరం మాజీ సర్పంచ్ కుడుపూడి శివ సన్నారాయణ బృందం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.

ఆరుగాలం పండించిన ధాన్యం రాశులు అగ్ని ప్రమాదంలో దగ్ధం అయిన ఘటనలో బాధిత రైతులను మండలంలోని పటవల గ్రామానికి చెందిన మేడిశెట్టి రాంబాబు, మేడిశెట్టి భాస్కర్, కోట మాణిక్యంలకు చెందిన 6 ఎకరాల 10 సెంట్లు భూమిలో పండిన ధాన్యం రాశులు ఆదివారం అర్ధరాత్రి దగ్ధమైన విషయం విధితమే.

ఈ సంఘటనలో సుమారు రూ.6 లక్షల వరకు నష్టం వాటిల్లి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గ్రామ మాజీ సర్పంచి కాలా సూరిబాబు ద్వారా రైతుల పరిస్థితి తెలుసుకున్న శివన్నారాయణ తన స్నేహితులతో కలిసి మంగళవారం పటవల గ్రామం వెళ్లి రైతాంగానికి ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఇటీవల కడియాల అప్పారావుకు చెందిన చేపల చెరువులో గుర్తు తెలియని దుండగులు విష ప్రయోగం చేయడంతో చేపలు చనిపోయి రూ.5 లక్షల వరకూ నష్టం వాటిల్లింది. ఆ బాధిత రైతు కడియాల అప్పారావుకు కూడా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడారు. పటవల పంచాయతీలో ఇటీవల ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని తెలిపారు. రైతాంగాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో పలువురుని సంప్రదించగా భూపతిరాజు బుల్లిరాజు, వేగేశ్న భాస్కర రాజు, కాట్నం సత్తిబాబు, వర్మ, నడింపల్లి వినోద్, పటవల జనసేన పార్టీ నాయకులు బోసం శ్రీను, తెదేపా నాయకులు భజన సత్తిబాబు వాసంశెట్టి గోవిందు ఇచ్చిన నగదుకు కొత్త మొత్తం కలిపి రూ. 85 వేలు సమకూరినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని కౌలు రైతులు మేడిశెట్టి రాంబాబుకు రూ. 35 వేలు, మేడిశెట్టి భాస్కర్‌కు రూ. 15,000, కోట మాణిక్యం రూ.10వేలు కడియాల అప్పారావు రూ.25000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, పటవల మాజీ సర్పంచ్ కాల సూరిబాబు, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వళ్ళు రాజుబాబు, తెదేపా నాయకులు రాయుడు గంగాధర్, కొత్తూరు కాశీశ్వరుడు, గాజుల విష్ణు చక్రం, దంగేటి అప్పన్న, యడ్ల కుటుంబరావు, మేడిశెట్టి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనేక ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చాయి

విశాలాంధ్ర - జగ్గంపేట : జనచైతన్య యాత్రలో అనేక ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తెలిపారు. బుధవారం జగ్గంపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ), అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర గత నెల ఏప్రిల్ 14వ తేదీ నుండి ఈనెల 5వ తేదీ వరకు సాగి శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడు వద్ద ముగిసిందన్నారు. నెల్లూరు జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడు వరకు సాగిన జన చైతన్య యాత్ర ద్వారా అనేక జిల్లాలు మండలాలు, పర్యటించిన క్రమంలో అనేక ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఓట్లు కోసం వచ్చిన నాయకులను నిలదీయాలని, తమ సమస్యలు పరిష్కారం కోసం పీడిత వర్గ ప్రజలు కులాలకి, మతాలకి అతీతంగా ఐక్యం కావాలని, ఎన్నికలలో డబ్బు, మద్యం, కులం మతం వంటి ప్రలోభాలకు గురికాకుండా చైతన్యవంతం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ సహాయ కార్యదర్శి కడితి సతీష్, ఏఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీఆర్‌సిఎస్ నాయకులు దేశెట్టి సురేష్, డాన్ శీను తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల సంక్షేమానికి కృషి చేస్తా

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ రమణయ్యపేట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు మాచవరపు సత్యనారాయణ ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామం పేట కాలవ గట్టుకు చెందిన జిల్లా ఏకలవ్య ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు గాడ సుబ్బారావు ఆ సంఘ సభ్యులు 50 మందితో వైసిపి పార్టీకి గుడ్ బై చెప్పి జనసేన కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) సమక్షంలో గుడారిగుంట రాధానగర్ తన నివాసం వద్ద జనసేన పార్టీలోకి చేరారు.

జనసేన కండువాలు వేసి నానాజీ వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ రాక్షస పాలన పోవాలని వచ్చే ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఒక నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా మీ అందరికీ పని చేస్తానని ఎరుకల సంక్షేమానికి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సూర్యచంద్రరావు ప్రచారం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా గ్యాస్ పొయ్యి గుర్తుపై మొడియం సూర్యచంద్రరావు పోటీ చేస్తున్నారు. మండలంలో కన్నాపురం గ్రామంలో బుధవారం సూర్యచంద్రరావు ప్రచార ర్యాలీ నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన తనకు ప్రజల కష్టాలు తెలుసని నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను నియోజకవర్గ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు.

కార్మికుల మద్దతు కోరిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : సార్వత్రిక ఎన్నికలు పురస్కరిం చుకుని కోటపాడు పిఎంకె డిస్టిలేషన్స్ ఫ్యాక్టరీ కార్మికులను వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి కలుసుకుని మద్దతు కోరారు. ఈనెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాసును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్మికులంతా ఎమ్మెల్యే సత్తికి తమ పూర్తి మద్దతు తెలిపారు.

అగ్రిటెక్ కార్యకలాపాలను విస్తరించిన కోరమాండల్

విశాలాంధ్ర - కాకినాడ : భారతదేశపు సుప్రసిద్ధ అగ్రి సొల్యూషన్స్ కంపెనీ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, సుప్రసిద్ధ క్లైమేట్-స్మార్ట్ టెక్నాలజీ పరిష్కారాల ప్రదాత ఎకోజెన్‌లో తమ పెట్టుబడిని పెంచినట్లు వెల్లడించింది. దాని పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ మరియు కార్పొరేట్ వెంచర్ క్యాపిటల్ విభాగం దేర్ వెంచర్స్ లిమిటెడ్ ద్వారా రూ. 24 కోట్ల పెట్టుబడి పెట్టింది. దీనితో, ఎకోజెన్‌లో తన వాటాను 3.13 శాతం వృద్ధి చేసుకుని 5.54 శాతంకి కోరమాండల్ పెంచుకుంది. భారతదేశంలోని 180,000 మంది రైతుల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసిన సౌరశక్తి ఆధారిత నీటిపారుదల (ఎకోట్రాన్) మరియు కోల్డ్ చైన్ సిస్టమ్స్ (ఎకోఫ్రాస్ట్) వంటి వినూత్నమైన మరియు పర్యావరణ అనుకూల పరిష్కారాలకు ఎకోజెన్ ప్రసిద్ధి చెందింది. వ్యవసాయ ఆదాయాలను పెంచడానికి, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఆహార నష్టాలను గణనీయంగా తగ్గించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) మరియు ఇంధన నిల్వతో సహా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కంపెనీ ఉపయోగించుకుంటుంది. ఆర్థిక సంవత్సరం 2023లో రూ. 274 కోట్ల టర్నోవర్‌ను ఎకోజెన్ సాధించింది, గత మూడేళ్లలో దాని వృద్ధి ఐదు రెట్లు పెరిగింది. పెరిగిన వినియోగదారుల ఆమోదం మరియు పర్యావరణ అనుకూల పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను ఇది నొక్కి చెబుతుంది. వ్యవసాయం కోసం క్లైమేట్ - స్మార్ట్ పరిష్కారాలను తీర్చిదిద్దడానికి ఆఫ్రికా మరియు ఆగ్నేయాసియాలో తన ఆఫరింగ్ మరియు మార్కెట్ కార్యకలాపాలు విస్తరించడంపై కంపెనీ మరింత దృష్టి పెట్టిందనీ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రెసిడెంట్, కార్పొరేట్ & సిఎఫ్ఓ జయశ్రీ శఠగోపన్ తెలిపారు.